**24.02.2026**

# పత్రికా ప్రకటన

**సిపిఐ (మావోయిస్టు) పార్టీని వీడి తెలంగాణ పోలీసుల ఎదుట జన జీవన స్రవంతిలో కలిసిన నలుగురు సిపిఐ (మావోయిస్టు) అత్యంత సీనియర్ నాయకులు అయిన పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM) మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కా రావు @ దామోదర్ @ జగన్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM) నూనె నర్సింహ రెడ్డి @ గంగన్న @ సన్ను దాదా.**

****

- ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి సమక్షంలో పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా మరియు సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM) మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్ జనజీవన స్రవంతిలోకి తిరిగి చేరిన నేపథ్యంలో, సీపిఐ (మావోయిస్టు) పార్టీలో చివరిగా మిగిలిన ఉన్న అత్యున్నత స్థాయి సంస్థాగత నిర్మాణం పతనం కావడం జరిగింది.
- ఈ రోజు బడె చొక్కా రావు మరియు నూనె నర్సింహ రెడ్డి జనజీవన స్రవంతిలో చేరడంతో సీపిఐ(మావోయిస్టు) యొక్క తెలంగాణ రాష్ట్ర కమిటీ కూడా నిర్వీర్యం కావడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| **తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా, CCM & PBM** | **మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, CCM** | **బడే చొక్కా రావు @ దామోదర్ @ జగన్, SCM & TSC Secretary** | **నూనె నర్సింహ రెడ్డి @ గంగన్న @ సన్ను దాదా, SCM** |

ఈ రోజు తేది 24.02.2026 న, నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఈ క్రింద చూపిన నలుగురు సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి సమక్షంలో జన జీవన స్రవంతిలో కలవడం జరిగింది.

1. **తిపిరి తిరుపతి @ దేవ్జీ @ కుమ్మ దాదా- నిషేధిత సిపిఐ (మావోయిస్టు) సంస్థలో 44 సంవత్సరాలుగా అజ్ఞాతంలో పనిచేసిన సీనియర్ మావోయిస్టు నాయకుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) మరియు కేంద్ర కమిటీ సభ్యుడు (CCM).**
2. **మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్ — నిషేధిత సిపిఐ (మావోయిస్టు) సంస్థలో 46 సంవత్సరాలుగా అజ్ఞాతంలో పనిచేసిన సీనియర్ మావోయిస్టు నాయకుడు మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM).**
3. **బడె చొక్కా రావు @ దామోదర్ @ జగన్ — నిషేధిత సిపిఐ (మావోయిస్టు) సంస్థలో 28 సంవత్సరాలుగా అజ్ఞాతంలో పనిచేసిన తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM).**
4. **నూనె నర్సింహ రెడ్డి @ గంగన్న @ సన్ను దాదా — నిషేధిత సిపిఐ (మావోయిస్టు) సంస్థలో 36 సంవత్సరాలుగా అజ్ఞాతంలో పనిచేసిన రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM).**

**ప్రధాన జన జీవన స్రవంతిలో కలుస్తున్న సిపిఐ (మావోయిస్టు) రాష్ట్ర కమిటీ సభ్యుల యొక్క వివరాలు:**

1. ***తిపిరి తిరుపతి @ దేవుజి @ రమేష్ @ సంజీవ్ @ చేతన్ @ కుమ్మ దాదా, s/o వెంకట నర్సయ్య, 62 సంవత్సరాలు, n/o కోరుట్ల, జగిత్యాల జిల్లా. ఇతను సిపిఐ (మావోయిస్టు) పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM) మరియు కేంద్ర కమిటీ సభ్యుడు (CCM) మరియు ఇతను సిపిఐ (మావోయిస్టు) సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు.***

### వివాహం మరియు కుటుంబ నేపథ్యం

- **తిపిరి తిరుపతి @ దేవుజి @ రమేష్ @ సంజీవ్ @ చేతన్ @ కుమ్మ దాదా**, 62 సంవత్సరాలు, కోరుట్ల, జగిత్యాల జిల్లాకి చెందినవారు. ఇతని తండ్రి వెంకట నర్సయ్య వ్యవసాయం చేసేవారు. ఇతనికి ఒక అక్క లీల మరియు ఇద్దరు తమ్ముళ్లు (గంగాధర్, వెంకట్) ఉన్నారు.
- **దేవుజి, పొలిట్ బ్యూరో సభ్యుడు (PBM), జనవరి 1991లో** మహారాష్ట్ర రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లా, లాహేరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపనార్ గ్రామానికి చెందిన అరికె జైనీ @ సృజనను వివాహం చేసుకున్నారు. వివాహ సమయంలో ఆమె పెరిమిలి దళంలో పార్టీ సభ్యురాలిగా పనిచేస్తుండేవారు. అనంతరం ఆమె ప్రాంతీయ కమిటీ సభ్యురాలు (RCM) హోదా వరకు ఎదిగారు. 2020లో మహారాష్ట్ర రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లా, కాసన్సూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందారు.

### సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- ఇతను ప్రాథమిక విద్యను కోరుట్లలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో తన మెట్రికులేషన్ పూర్తి చేశారు
- ఇతను ఇంటర్మీడియట్ విద్య కోసం కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరారు. అక్కడ చదువుతున్న సమయంలో విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై ఆర్ఎస్‌యూ (RSU)లో చేరారు.
- సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరకముందు, ఇతను ఆర్ఎస్‌యూ కోరుట్ల టౌన్ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.
- ఇతను విప్లవ రాజకీయాల పట్ల ప్రభావితుడై, విప్లవ సిద్ధాంతాలపై మరియు విప్లవ రాజకీయాలపై విస్తృతంగా అధ్యయనం చేసేవారు.
- ఇతను 1978లో CPI (ML) People's War నిర్వహించిన జగిత్యాల జైతయాత్రలో పాల్గొని, తరువాత అదే సంస్థ చేపట్టిన ఇతర విప్లవ ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు.

### సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమం లో ప్రాథమిక బాధ్యతలు

- ఇతను జనవరి 1982లో CPI (ML) People's Warలో చేరారు. అనంతరం ఏప్రిల్ 1984లో ముప్పాళ్ల లక్ష్మణ రావు @ గణపతి సూచనల మేరకు మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్‌తో కలిసి సాయుధ దళంలో పని చేయడానికి దండకారణ్యానికి పంపబడ్డారు.

### పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల

- **1984** నుండి అక్టోబర్ 1987 వరకు ఇతను సిరోంచా ప్రాంత సాయుధ దళం (దళం) కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించారు.
- అనంతరం ఇతనిని పెరిమిలి దళానికి బదిలీ చేశారు. అక్కడ నవంబర్ 1987 నుండి అక్టోబర్ 1989 వరకు కమాండర్‌గా పనిచేశారు.
- ఏప్రిల్ **1989లో** ఇతనికి డివిజనల్ కమిటీ సభ్యుడు (DVCM)గా పదోన్నతిని ఇవ్వగా, గడ్చిరోలి డివిజనల్ కమిటీలో పనిచేశారు.
- **1993లో** ఇతనిని ఉత్తర గడ్చిరోలి సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా నియమించగా, అందులో 1995 వరకు పని చేశారు.
- సెప్టెంబర్ **1995లో** ఇతనికి స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (SZCM)గా పదోన్నతి ని ఇచ్చి, బండారా డివిజనల్ కమిటీకి కార్యదర్శి మరియు ఇన్‌చార్జ్‌గా నియమించారు.

- జనవరి **2001లో** జరిగిన 9వ మహాసభ (కాంగ్రెస్)కు ఇతను హాజరై, అక్కడ సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM)గా పదోన్నతి పొందారు మరియు సెంట్రల్ మిలిటరీ కమిషన్ (CMC) సభ్యుడిగా నియమితులయ్యారు.
- **2007లో** జరిగిన యూనిటీ కాంగ్రెస్‌లో పాల్గొని, సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM)గా తిరిగి ఎన్నికై, సెంట్రల్ మిలిటరీ కమిషన్ (CMC) సభ్యుడిగా నియమితులయ్యారు.
- **2017లో** ఇతను సెంట్రల్ మిలిటరీ కమిషన్ (CMC) ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించి, అనంతరం పొలిట్‌బ్యూరో సభ్యుడు (PBM)గా ఎన్నికయ్యారు. ఆ భాధ్యతలను ఇప్పటికీ నిర్వహిస్తున్నారు.
- మల్లోజుల వేణుగోపాల్ @ సోను (PBM), లొంగిపోయిన అనంతరం ఇతను 'అభయ్' పేరుతో CPI (Maoist) పార్టీ యొక్క అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

## 2. *మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, 76 సంవత్సరాలు, n/o శాస్త్రులపల్లె గ్రామం, మంథని మండలం, పెద్దపల్లి జిల్లా. ఈయన సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM)గా పనిచేశారు.*

### ప్రారంభ జీవితం మరియు కుటుంబ నేపథ్యం

- **మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్,** 76 సంవత్సరాలు, n/o పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లె గ్రామానికి చెందినవారు. ఇతని తండ్రి వెంకట్ రెడ్డి రైతు కాగా, తల్లి రాజమ్మ గృహిణి. ఇతనికి ఒక తమ్ముడు ఉన్నాడు**.**

### వివాహ జీవితం

- **రాజి రెడ్డి 1975లో రత్తమ్మ @ నిర్మలను** వివాహం చేసుకున్నారు. ఆమె ఒక కుమార్తె (స్నేహలత)కు జన్మనిచ్చిన అనంతరం, 1982లో CPI (ML) People's Warలో చేరారు. 1998లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, చందనార్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందారు**.**
- అనంతరం జనవరి 2001లో, నేషనల్ పార్క్ దళంలో పార్టీ సభ్యురాలిగా ఉన్న సమయంలో, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, బెద్రే పోలీస్ స్టేషన్ పరిధిలోని మజ్జిమాంద్రి గ్రామానికి చెందిన మజ్జి బిచ్చి @ సుగుణ @ సంగీతను ఇతను వివాహం చేసుకున్నారు.

### సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- **1971లో** రాజి రెడ్డి ఇంటర్‌మీడియట్ పూర్తి చేసి, 1974లో ఆర్‌ఎస్‌యూ (RSU)లో చేరారు. అనంతరం మంథని పట్టణంలో జరిగిన జేఎన్‌ఎం (JNM) ర్యాలీలో దివంగత మల్లోజుల కోటేశ్వర్ రావు @ కిషన్‌జీతో కలిసి పాల్గొని, మార్క్సిస్టు–లెనినిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారు**.**
- **1976లో** కోరుట్ల మరియు జగిత్యాల ప్రాంతాలలోని కేసులలో ఇతనిని అరెస్టు చేయగా, సెప్టెంబర్ 1977లో విడుదలయ్యారు.
- **1978** నుండి 1980 వరకు ఇతను గోదావరిఖని ప్రాంతంలోని బొగ్గు గనుల ప్రాంతంలో ఆర్గనైజర్‌గా పనిచేశారు.

### పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల

- **1988 ఆగస్టులో** ఇతను ఆదిలాబాద్ సబ్‌జైలు నుండి పారిపోయి తిరిగి **1989**లో అజ్ఞాత జీవితం (UG) ప్రారంభించి, అప్పట్లో గంధం రామస్వామి @ సాగర్ నాయకత్వంలోని మంగి సాయుధ దళం (Dalam)లో చేరాడు.
- **1980లో** మంథని ప్రాంతంలో జరిగిన సమావేశంలో రాజి రెడ్డికి ప్రత్యామ్నాయ జిల్లా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించారు. అదే సంవత్సరంలో ఇతను ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం ఏరియా కమిటీలో చేరి, అందులో పనిచేశారు.
- **1981లో** ఇతనికి డివిజనల్ కమిటీ సభ్యుడు (DVCM)గా పదోన్నతి ఇచ్చి, గడ్చిరోలి ప్రాంతానికి బదిలీ చేశారు.
- **1985లో** గడ్చిరోలి ప్రాంత డివిజనల్ కమిటీ కార్యదర్శి (DVCS)గా పదోన్నతి పొందారు.

- **1987లో** ఇతనికి రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM)గా పదోన్నతి ఇచ్చి, ఫారెస్ట్ కమిటీ కార్యదర్శిగా మరియు దండకారణ్య కమిటీకి తొలి కార్యదర్శిగా నియమించారు.
- ఇతను **1987 నుండి 1990** వరకు దండకారణ్య ప్రాంతంలో పనిచేశారు.
- **1990లో** ఇతనికి సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM)గా పదోన్నతి ఇచ్చి, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి మార్గనిర్దేశం చేసే బాధ్యతలు అప్పగించారు.
- **1995లో** జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఇతనికి మహారాష్ట్ర, రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించే బాధ్యతలు అప్పగించబడ్డాయి.
- **2001లో** జరిగిన 9వ మహాసభలో రీజినల్ బ్యూరోలు ఏర్పాటు చేయబడగా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలను కలుపుకున్న సౌత్ వెస్ట్ రీజినల్ బ్యూరోకు ఇతనిని ఇన్‌చార్జ్‌గా నియమించారు.
- **2004లో** CPI (ML) People's War మరియు Maoist Communist Centre of India (MCCI) విలీనమై CPI (Maoist) గా ఏర్పడింది.
- **2007లో** నిర్వహించిన యూనిటీ కాంగ్రెస్‌లో ఇతనిని పొలిట్‌బ్యూరో సభ్యుడిగా నియమించారు.
- డిసెంబర్ **2007లో** కేరళ రాష్ట్రంలో సంస్థాగత కార్యక్రమాలకు హాజరైన సమయంలో ఇతను అరెస్ట్ కావడం జరిగింది.
- అక్టోబర్ **2009లో** జైలు నుండి విడుదలై, ఇతను మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లారు.
- **2010 నుండి 2016** వరకు ఇతను ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దు (COB) స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు.
- **2017లో** మోడెం బాలకృష్ణ @ మనోజ్, CCM, ఒడిశా రాష్ట్ర కమిటీ (OSC) కార్యదర్శిగా నియమితులుకాగా. అనంతరం ఒడిశా రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించే బాధ్యత రాజి రెడ్డికి అప్పగించబడింది.
- **2022లో** ఇతనిని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (DKSZC)కు బదిలీ చేసి, DKSZC కి ఇన్‌చార్జ్‌గా నియమించారు. అప్పటి నుండి ఇప్పటివరకు DKSZC ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు.

### 3. *బడె చొక్కా రావు @ దామోదర్, 47 సంవత్సరాలు, ఇతను ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందినవారు. ఈయన నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీలో తెలంగాణ రాష్ట్ర కమిటీ (TSC) కార్యదర్శిగా మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.*

#### ప్రారంభ జీవితం మరియు కుటుంబ నేపథ్యం

- బడె **చొక్కా రావు @ దామోదర్,** 47 సంవత్సరాలు, ఇతను ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందినవారు. ఇతని తండ్రి బడె ఎల్లయ్య రైతు కాగా, తల్లి బతుకమ్మ గృహిణి. ఇతనికి ఒక తమ్ముడు మరియు ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

#### వివాహ జీవితం

- **దామోదర్ జనవరి 2001లో,** ఏటూరునాగారం దళంలో పార్టీ సభ్యురాలిగా పనిచేస్తున్న ట్టి ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం గోగుపల్లె గ్రామానికి చెందిన ఎట్టి నర్సమ్మ @ సబితను వివాహం చేసుకున్నారు. 2012 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పువ్వర్తి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందారు.
- అనంతరం అక్టోబర్ 2016లో, చర్ల ఎల్ఓఎస్‌లో పార్టీ సభ్యురాలిగా పనిచేస్తున్నట్టి, దుమ్ముగూడెం మండలం మల్కపల్లి గ్రామానికి చెందిన మడకం కోసి @ రజితను ఇతను వివాహం చేసుకున్నారు. 2022లో తెలంగాణ పోలీసులు ఈమెను అరెస్టు చేయగా, ప్రస్తుతం జైలులో ఉన్నారు.

## సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- **దామోదర్** తాడ్వాయి మండలం బయక్కపేట గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసించారు. అనంతరం రాయనిగూడెంలో ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదివారు. ములుగు జిల్లా గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్‌మీడియట్ పూర్తి చేశారు.
- **1996లో** ములుగు జిల్లా రాయనిగూడెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సమయంలో ఇతను ఆర్ఎస్‌యూ (RSU)లో చేరారు.
- డిసెంబర్ **1998లో** సమీప బంధువగు బడె నాగేశ్వర్ రావు @ ప్రభాకర్ (ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు) ప్రోద్బలంతో ఇతను CPI (ML) People's Warలో చేరి అజ్ఞాతంలోకి వెళ్లారు.
- ప్రారంభంలో దామోదర్ ఏటూరునాగారం–మహాదేవ్‌పూర్ ప్రాంత మహిలా దళంలో పార్టీ సభ్యుడిగా పనిచేశారు.
- **1999లో** ఇతనిని కొత్తగూడెం –పాల్వంచ ఏరియా కమిటీకి బదిలీ చేయగా, అట్టి దళం కమాండర్ దిలీప్ నాయకత్వంలో పార్టీ సభ్యుడిగా పనిచేశారు.

## పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల

- **2000లో** ఇతనినకి ఏటూరునాగారం దళంలో డిప్యూటీ కమాండర్‌గా పదోన్నతి ఇచ్చారు.
- **2001లో** కొత్తగూడెం –పాల్వంచ ఏరియా కమిటీకి కమాండర్ హోదాకు పదోన్నతిని ఇచ్చారు
- **2003లో** అక్కడి నుండి ఇతనిని బదిలీ చేసి, మేడారం ఎల్ఓఎస్‌కు ఇన్‌చార్జ్‌గా నియమించారు.
- **2005లో** ఇతనికి ఏరియా కమిటీ కార్యదర్శి (ACS)గా పదోన్నతి ఇచ్చి, ఏటూరునాగారం–మహాదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమించారు.
- **2006లో** ఖమ్మం–కరీంనగర్–వరంగల్ (KKW) డివిజనల్ కమిటీకి డివిజనల్ కమిటీ సభ్యుడు (DCM)గా పదోన్నతి పొందారు.
- **2007లో** ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మధు (DCM) స్థానంలో ఈస్ట్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఇతనిని నియమించారు.
- **2009లో** ఇతను డివిజనల్ కమిటీ కార్యదర్శి (DCS)గా పదోన్నతి పొంది, ఖమ్మం–కరీంనగర్–వరంగల్ (KKW) పరిధిలో కరీంనగర్ ఈస్ట్ మరియు వెస్ట్ డివిజన్లకు ఇన్‌చార్జ్‌గా పనిచేశారు.
- **2015లో** ఇతనికి తెలంగాణ రాష్ట్ర కమిటీ (TSC) లో స్టేట్ కమిటీ సభ్యుడు (SCM)గా పదోన్నతి ఇచ్చి, KKW డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు.
- మార్చి **2019లో** దామోదర్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ (TSC) సైనిక వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా నియమించారు.
- జనవరి **2025లో** ఇతనికి తెలంగాణ రాష్ట్ర కమిటీ (TSC) కార్యదర్శిగా పదోన్నతి ఇవ్వగా , అప్పటి నుండి ఇప్పటివరకు ఆ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## 4. నూనె నర్సింహా రెడ్డి @ గంగన్న @ రాహుల్ @ సన్ను, 62 సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరు గ్రామానికి చెందినవారు. *ఈయన* నిషేధిత CPI (Maoist)కు చెందిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (DKSZC) ఆధ్వర్యంలోని పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (PLGA) 1వ బెటాలియన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడు (SCM)గా *బాధ్యతలు నిర్వహిస్తున్నారు.*

## ప్రారంభ జీవితం మరియు కుటుంబ నేపథ్యం

- **నూనె నర్సింహా రెడ్డి @ గంగన్న @ రాహుల్ @ సన్ను,** 62 సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరు గ్రామానికి చెందినవారు. ఆయన తండ్రి నూనె లింగారెడ్డి రైతు కాగా, ఆయనకు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు.

## వివాహ జీవితం

- **1994లో గంగన్న,** పళ్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన భూతం అన్నపూర్ణ @ పద్మను వివాహం చేసుకున్నారు. ఆమె జేఎన్ఎంలో పూర్తి కాల కార్యకర్తగా పనిచేసి, అనంతరం ఏరియా కమిటీ సభ్యురాలు (ACM)గా బాధ్యతలు నిర్వహించారు. 2016లో అన్నపూర్ణను పోలీసులు అరెస్టు చేయగా, ప్రస్తుతం ఆమె స్వగ్రామంలో నివసిస్తున్నారు.

## సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ ఉద్యమ ప్రవేశం

- **గంగన్న** నర్సరావుపేట డిగ్రీ కాలేజీలో బీఎస్సీ (బీజెడ్సీ) పూర్తి చేశారు. అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయంలో ఒక సంవత్సరం పాటు ఎల్ఎల్బీ విద్యను అభ్యసించారు. ఎల్ఎల్బీ చదువుతున్న సమయంలో రిటైర్డ్ లెక్చరర్ జంధ్యాల రవీంద్రనాథ్ నాయకత్వంలో ఆర్ఎస్యూ (RSU)లో చేరారు.
- **1987లో** గంగన్న ఆర్ఎస్యూలో చేరి, రెండు సంవత్సరాలపాటు పూర్తి కాల కార్యకర్తగా పనిచేశారు. అలాగే గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్ఎస్యూ ఆర్గనైజర్గా కూడా పనిచేశారు.
- **1990లో** గంగన్నను దుర్గి దళానికి ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఆయన 1993 వరకు ఆ బాధ్యతలు నిర్వహించారు. 1993లో ఇతనికి కమాండర్ (ACM) హోదాకు పదోన్నతి ఇచ్చినారు.

## పార్టీ ప్రస్థానంలో ఎదుగుదల

- **1995లో** గంగన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సౌత్ కోస్టల్ బెల్ట్ కమిటీ (SCBC)కు బదిలీ కాగా అందులో 1998 వరకు పనిచేసాడు..
- **1998లో** ఇతనికి డివిజనల్ కమిటీ సభ్యుడు (DVCM) హోదాకు పదోన్నతి ఇవ్వగా 2001 వరకు గుంటూరు జిల్లా కమిటీలో పనిచేశారు.
- ఫిబ్రవరి **2002లో** విజయవాడలో పోలీసులు ఇతనిని అరెస్టు చేయగా, 2004లో విడుదలయ్యారు.
- **2004లో** CPI (Maoist) అగ్ర నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించిన శాంతి చర్చల సమయంలో, బండి ప్రకాశ్ (surrendered) మరియు డప్పు రమేష్‌లతో కలిసి ఆయన వారికి కావలిసిన మద్ధతు అందించారు.
- **2005లో** ఇతనిని ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రత్యేక జోనల్ కమిటీ (AOBSZC)కు బదిలీ చేయగా, అక్కడే Political Education team లో పనిచేశారు. అలాగే political education కార్యక్రమాల నిమిత్తం బీహార్–ఝార్ఖండ్ ప్రాంతాలకు కూడా వెళ్లారు.
- **2008లో** ఇతనికి స్టేట్ కమిటీ సభ్యుడు (SCM)గా పదోన్నతి ఇచ్చారు.
- **2010లో** జార్ఖండ్ రాష్ట్రంలోని బోకారో జిల్లాలో మళ్లీ ఇతనిని పోలీసులు అరెస్టు చేయగా, మే 2014లో విడుదలయ్యారు.
- విడుదలైన మూడు నెలల తరువాత దివంగత అక్కిరాజు హరగోపాల్ @ సాకేత్, (CCM)ను కలిసి మళ్లీ CPI (Maoist)లో చేరి 2016 నుండి 2020 వరకు ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రత్యేక జోనల్ కమిటీ (AOBSZC)లో పనిచేశారు.
- **2020లో** ఇతనిని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (DKSZC)కు బదిలీ చేయగా అందులోని, 1వ బెటాలియన్‌లో Political Education Adviser గా పనిచేశారు.
- ఇతను సౌత్ సబ్-జోనల్ బ్యూరోకు సలహాదారుగా కూడా సేవలందిస్తూ, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (PLGA) 1వ బెటాలియన్ Political Education team లో పనిచేశారు.
- మే **2025లో** ఇతనిని తెలంగాణ రాష్ట్ర కమిటీకి బదిలీ చేయగా అప్పటి నుండి నేటి వరకు అందులో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నారు.

## సిపిఐ (మావోయిస్టు) నుండి బయటకు రావడానికి గల కారణాలు

- **2025 అక్టోబర్ 21న తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అజ్ఞాతంలో ఉన్న సిపిఐ (మావోయిస్టు) సభ్యులకు — "సిపిఐ (మావోయిస్టు) పార్టీని విడిచి ప్రధాన జన జీవన స్రవంతిలో చేరి, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి" అని ఇచ్చిన పిలుపుకు స్పందనగా, వీరు నలుగురు అత్యున్నత స్థాయి నాయకులు సిపిఐ (మావోయిస్టు) పార్టీని విడిచి ప్రధాన జన జీవన స్రవంతిలోకి చేరారు.**
- సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు, అంతర్గత విభేదాలు మరియు క్షేత్ర స్థాయిలోని పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాన్ని అమలు చేయడంలో పెరుగుతున్న అంతరాల వల్ల వచ్చిన నిరాశ మొదలగునవి CPI (Maoist) యొక్క సంస్థాగత ఐక్యతను మరింత దెబ్బతీశాయి.
- వీరు నలుగురు తీసుకున్న ఇట్టి నిర్ణయం ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందనగా వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని తీసుకున్న ఒక సానుకూలమైన, చైతన్యపూర్వకమైన నిర్ణయంగా నిలుస్తుంది. రాష్ట్రంలో ప్రజల అభిప్రాయం అభివృద్ధి మరియు శాంతి వైపు స్పష్టంగా మొగ్గుచూపుతున్న ఈ సమయంలో, ఇది వీరంతా తీవ్రవాద మార్గాన్ని స్పష్టంగా నిరాకరించిన చర్యగా భావించబడుతుంది. కేడర్లు ప్రధాన సమాజంలో పునః ప్రవేశించి ప్రభుత్వ పునరావాస ప్రయోజనాలను స్వీకరించడం ద్వారా వారు తమ ఆరోగ్యం, వ్యక్తిగత గౌరవం మరియు భవిష్యత్తును ప్రాధాన్యంగా ఎంచుకున్నారు. వీరు చట్ట పరిదిలో శాంతియుతమైన, జీవితం గడపడానికి తమను తాము అంకితం చేసుకొని, రాజ్యాంగ మరియు చట్టపరమైన పరిధిలో సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని సంకల్పించి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తుంది.

## పునరావాస ప్రయోజనాలు

- తెలంగాణ ప్రభుత్వ పునరావాస ఫతకం ప్రకారం:
  1. తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM) & పొలిట్‌బ్యూరో సభ్యుడు (PBM)పై రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి ప్రకటించబడింది.
  2. మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్, సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM)పై రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి ప్రకటించబడింది.
  3. బడే చొక్కా రావు @ దామోదర్, స్టేట్ కమిటీ సభ్యుడు (SCM)పై రూ. 20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి ప్రకటించబడింది.
  4. నూనె నర్సింహ రెడ్డి @ గంగన్న, స్టేట్ కమిటీ సభ్యుడు (SCM)పై రూ. 20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి ప్రకటించబడింది.
- రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90,00,000/- (తొంభై లక్షలు) నగదు బహుమతిని డిమాండ్ డ్రాఫ్ట్‌లు/చెక్కుల రూపంలో వీరికి ఇప్పుడే చెల్లించడం జరుగుతుంది.
- తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందించేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది, తద్వారా వారు గౌరవం మరియు భద్రతతో కూడిన జీవితాన్ని పునర్నిర్మించుకోగలుగుతారు.

*DGP, Telangana గారు Special Intelligence Branch (SIB) నిరంతరంగా చేస్తున్న అసాధారణమైన, ఆదర్శప్రాయమైన మరియు వృత్తిపరమైన కృషికి ప్రశంసలు తెలిపారు; వీరు నిరంతరం చేసిన కృషి ఫలితంగా ఒక (1) పొలిట్‌బ్యూరో సభ్యుడు (PBM), ఒక (1) సెంట్రల్ కమిటీ సభ్యుడు (CCM) మరియు ఇద్దరు (2) రాష్ట్ర కమిటీ సభ్యుల (SCM) స్థాయి లో ఉండే CPI (Maoist) లో అజ్ఞాతంలో పనిచేస్తున్న నలుగురు అత్యున్నత స్థాయి నాయకులు జనజీవన స్రవంతిలో చేరగలిగారు.*

## వ్యూహాత్మక సందర్భం మరియు ప్రభావం:

- తెలంగాణ పోలీసుల సమక్షంలో జరిగిన ఈ క్రింది లొంగుబాట్లు CPI (Maoist) పార్టీ క్రమంగా క్షీణిస్తున్నదన డాన్ని స్పష్టంగా తెలుపుతున్నది.

| Year | CCMs | SCMs | DVCs/ DVCMs | ACS/ ACMs | PMs | Total | Firearms |
|---|---|---|---|---|---|---|---|
| **2024** | - | 01 | 01 | 22 | 23 | 47 | 36 |
| **2025** | 02 | 11 | 20 | 57 | 419 | 509 | 60 |
| **2026** | 02 | 04 | 05 | 06 | 18 | 35 | 46 |
| **Total** | **04** | **16** | **26** | **85** | **460** | **591** | **142** |

- ప్రస్తుతానికి, తెలంగాణకు చెందిన 11 మంది కేడర్లు మాత్రమే CPI (Maoist) లో అజ్ఞాతంలో పని చేస్తున్నారు**. (List enclosed).**

## ముగింపు సందేశం

- దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితంలో ఉన్న సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన నలుగురు అత్యున్నత స్థాయి నాయకులు — 1) తిపిరి తిరుపతి @ దేవుజి @ కుమ్మ దాదా (CCM & PBM), 2) మల్ల రాజి రెడ్డి @ సంగ్రామ్ (CCM), 3) బడే చొక్కా రావు @ దామోదర్ (SCM), 4) నూనె నర్సింహా రెడ్డి @ గంగన్న @ సన్ను దాదా (SCM) — జన జీవన స్రవంతిలోకి తిరిగి రావడం, సిపిఐ (మావోయిస్టు) ఉద్యమంపై తెలంగాణ పోలీసులు మరియు కేంద్ర ప్రభుత్వం అవలంబించిన సమగ్ర వ్యూహానికి ఒక నైతిక విజయం గా పరిగణించబడుతోంది.
- అదనంగా, దేవుజి (CCM & PBM), సంగ్రామ్ (CCM), దామోదర్ (SCM) మరియు గంగన్న @ సన్ను దాదా (SCM) తీసుకున్న ఈ నిర్ణయం సిపిఐ (మావోయిస్టు)లో పెరుగుతున్న అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది. సిపిఐ (మావోయిస్టు) పార్టీలోని నాయకత్వం, కమిటీల స్థాయిలో మరియు విభిన్న విభాగాల మధ్య నెలకొన్న సిద్ధాంతపరమైన విభేదాలు మరియు అంతర్గత కలహాలు వీరిని జన జీవన స్రవంతి లో కలిసేందుకు ప్రోత్సహించడం జరిగింది.
- సిపిఐ (మావోయిస్టు) అజ్ఞాత కేడర్ల పట్ల తెలంగాణ పోలీసులు అవలంబించిన సమగ్ర వ్యూహం ప్రభావంతో, 2025 & 2026 సంవత్సరాల్లో మొత్తం **544** మంది అండర్‌గ్రౌండ్ కేడర్లు — వీరిలో **04** సెంట్రల్ కమిటీ సభ్యులు (**CCMs**), **15** స్టేట్ కమిటీ సభ్యులు (**SCMs**), **25** డివిజనల్ కమిటీ కార్యదర్శులు (**DVCS**), **63** ఏరియా కమిటీ సభ్యులు (**ACMs**) మరియు **437** పార్టీ సభ్యులు (**PMs**) — సాయుధ పోరాటాన్ని వీడి తమ, తమ కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితం గడపాలని నిర్ణయించుకొని తెలంగాణ పోలీసుల ముందు జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. ఇది మావోయిస్టులపై తెలంగాణ పోలీసుల యొక్క ప్రధాన విజయంగా పరిగణించడం జరుగుతోంది.
- ప్రస్తుతం సిపిఐ (మావోయిస్టు)లో **11** మంది అజ్ఞాత మావోయిస్టు కేడర్లు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు (CCMs-02, SCMs-03, DVCS/DVCM-02 & ACS/ACM-04). ఇందులో, ప్రస్తుతం ఇద్దరు (02) ఏరియా కమిటీ కార్యదర్శులు / సభ్యులు (ACS/ACMs) మాత్రమే తెలంగాణ రాష్ట్ర కమిటీ (TSC)లో పనిచేస్తుండగా, మిగిలిన అజ్ఞాత కేడర్లు అందరూ ఛత్తీస్‌గఢ్ సహా ఇతర రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.
- అలాగే, మొత్తం ముగ్గురు (**03**) కేంద్ర కమిటీ సభ్యుల్లో (**CCMs**) ఇద్దరు **(02)** తెలంగాణ కు చెందినవారే ఉన్నారు.

## CPI (Maoist) యొక్క సంస్థాగత కూలిపోవడం:

- క్రింది కారణాల వల్ల CPI (Maoist) యొక్క సంస్థాగత నిర్మాణం సమీప భవిష్యత్తులో కూలిపోయే దిశగా సాగుతోందని స్పష్టమౌతోంది:
  - భద్రతా దళాల నిరంతర భద్రతా చర్యల వల్ల మావోయిస్టు పార్టీ యొక్క నెట్‌వర్కులు మరియు సరఫరా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతినడం.
  - మావోయిస్టులకు మద్దతు ఇచ్చే వర్గాలు క్షీణించడం మరియు కేడర్ల కదలికలపై పరిమితులు పెరగడం.
  - కేడర్లలో సిద్ధాంతపరమైన అసంతృప్తి మరింత లోతుగా పెరగడం.

- అంతర్గత విభేదాలు, అవిశ్వాసం మరియు నాయకత్వ విభేదాలు తీవ్రరూపం దాల్చడం.
- సెంట్రల్ కమిటీ కూడా ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క క్రియాశీల సభ్యునికి మాత్రమే పరిమితమవడం.

➢ ఈ పరిస్థితులు అనేక మంది సీనియర్ నాయకులు మరియు కీలక బాధ్యతలలో ఉన్న కార్యకర్తలను తమ సాయుధ పోరాట అనుబంధాన్ని పునఃపరిశీలించేందుకు ప్రేరేపించాయి. ఫలితంగా వారు శాంతియుత మరియు గౌరవప్రదమైన జీవితం గడపడం కోసం, అలాగే రాజ్యాంగ మరియు చట్టపరమైన పరిమితులలో సమాజానికి సేవ చేయడం కోసం ప్రధాన జనజీవన స్రవంతిలోకి తిరిగి చేరేందుకు నిర్ణయించారు.

## విజ్ఞప్తి

➢ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరఫున, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గారు, తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రిగారి పిలుపును మరోసారి పునరుద్ఘాటిస్తూ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కేడర్లందరిని, ముఖ్యంగా తెలంగాణకు చెందిన **11** మంది అజ్ఞాత కేడర్లను తమ స్వగ్రామాలకు/పట్టణాలకు తిరిగి వచ్చి, మళ్ళీ తమ కుటుంబాలతో కలసి, ప్రధాన జన జీవన స్రవంతిలో భాగమవ్వాలని కోరారు. అలాగే, వారు అందరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు పురోగతి కొరకు నిర్మాణాత్మకంగా సహకరించాలని డిజిపి గారు పిలుపునిచ్చారు.

➢ అజ్ఞాత మావోయిస్టు కేడర్లకు తెలంగాణ పోలీసులు ఇస్తున్న **"పోరు వద్దు!! – ఊరు ముద్దు!!"** అనే పిలుపును మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతున్నది.

➢ అజ్ఞాత మావోయిస్టులు తమ స్వగ్రామాలకు తిరిగి వచ్చి, ప్రధాన జన జీవన స్రవంతిలో చేరితే, వారందరికి తెలంగాణ ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం, అనువైన ఉపశమనం, మరియు పునరావాస పథకాల కింద ఉన్న అన్ని సదుపాయాలు మరియు సహాయాన్ని అందజేయడం జరుగుతుంది. తద్వారా వారు స్వతంత్రంగా, గౌరవప్రదంగా మరియు భద్రమైన జీవితం గడప వచ్చును.

➢ స్వచ్ఛందంగా లొంగిపోవాలని నిర్ణయించుకొనే అందరు అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్లకు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సమగ్ర పునరావాస మరియు పునఃప్రవేశ కార్యక్రమం కింద పూర్తి స్థాయి మద్దతు, రక్షణ మరియు సహాయం అందించబడుతుంది. అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గారు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరఫున హామీ ఇవ్వడం జరుగుతున్నది మరియు తద్వారా వీరందరూ తమ జీవితాలను శాంతియుతంగా, గౌరవప్రదంగా మరియు అర్థవంతంగా పునర్నిర్మించుకునే అవకాశాన్ని పొందగలుగుతారని DGP గారు తెలియచేయడం జరుగుతున్నది.

**ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! - జనజీవన స్రవంతిలో కలవండి!!**

**"మీ ఊరికి తిరిగి రండి! – అజ్ఞాత మావోయిస్టులకు తెలంగాణ పోలీసుల హృదయపూర్వక ఆహ్వానం!!"**